క్లుప్తంగా

గ్రామసభలతో సమస్యలు పరిష్కారం



అలబీరు గ్రామసభలో సర్పంచ్ గంగధర్, అధికారులు

ముంచంగిపుట్టు: గ్రామసభల్లో ప్రజా సమస్యలను చర్చించి పరిష్కరించుకోవచ్చునని సర్పంచ్ వంతాల గంగధర్ అన్నారు. మాకవరం పంచాయితీ అలబీరు గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో తాగునీటి సమస్యలు, ఆస్పత్రుల్లో గర్భిణుల ప్రసవాలకు కృషి, ఉపాధి హామీ పనుల కల్పన, గంజాయి రవాణాకు అడ్డుకట్ట, తదితర వాటిపై చర్చించారు. కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, ఈవోపీఆర్డీ చిన్నాన్న, ఏఎస్ఐలు లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

26న మల్లమ్మ తల్లి గృహ జాతర

దుంబ్రిగుడ: సాగర పంచాయతీ అడపవలస గ్రామంలో ఈ నెల 26న మల్లమ్మ తల్లి గృహ జాతర కార్యక్రమం నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు మోహన్‌రావు, సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. అదే రోజు ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం నుంచి థింసా నృత్యాలు, ఒడియా నాటకాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

మొబైల్ కోర్టుతో సత్వర న్యాయ సేవలు



సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌తో న్యాయవాదులు

ఎటపాక: సత్వర న్యాయసేవలు పొందేందుకు మొబైల్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ జాన్‌రాజు తెలిపారు. శుక్రవారం ఎటపాకలో ఆయన ఆధ్వర్యంలో మొబైల్ కోర్టు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుల వివరాలను పరిశీలించారు. కక్షిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, గొడపర్తి నాగరాజు, పి.రవివర్మ, సత్యనారాయణ, నాగరాజు, పడిశిరి శ్రీను, రాము, తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు



కర్నికలంకలో నూతన విద్యుత్ స్తంభం

జి.మాడుగుల: మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు స్థానంలో కొత్తవి మార్పు చేసినట్టు ఏపీఈపీడీసీఎల్ ఏఈ సిహెచ్.వి. రమణ శుక్రవారం తెలిపారు. సిగర్భ పంచాయతీ కర్నికలంక గ్రామంలో ఏడు దెబ్బతిన్న స్తంభాలు, గొప్పువీధి గ్రామంలో రెండు స్తంభాలు, జి.నిట్టాపుట్టు గ్రామంలో 17 దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశామన్నారు.

బలపంలో..

చింతపల్లి రూరల్: బలపం పంచాయతీ పరిధిలో పాడైన 40 విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశామని ఈపీడీసీఎల్ డీఈ అప్పారావు తెలిపారు. పాడైన విద్యుత్ లైన్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశామన్నారు. ఏఈ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుత్ స్తంభాలు మారుస్తున్న సిబ్బంది

తాగునీటి పనులు ప్రారంభం

సీలేరు: దారకొండ పంచాయతీ ధర్మపురంలో శుక్రవారం తాగునీటి పనులను సర్పంచ్ నడిగట్ల రాజు ప్రారంభించారు. జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.8 లక్షలతో ఈ పనులు ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. మారుమూల గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపీటీసీ సభ్యుడు మాడి రామన్న, బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లా బుజ్జి, వార్డు సభ్యుడు మోహన్‌బాబు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే పేదలకు రక్ష

- గ్రామగ్రామాన జగనన్నే మా భవిష్యత్తుకు ఆదరణ



అడ్డతీగల: వెదురునగరంలో స్టిక్కర్లు అందిస్తున్న కార్పొరేషన్ డైరెక్టర్ సత్యనారాయణ



జి.మాడుగుల: మధురమామిడిలో కార్యక్రమం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ వెంకటలక్ష్మి



వై.రామవరం: పుట్టపల్లిలో కరపత్రం అందిస్తున్న దృశ్యం



అరకులోయ రూరల్: పథకాలపై వివరిస్తున్న సచివాలయాల కన్వీనర్లు

అడ్డతీగల: వెదురునగరంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, రాయపల్లి ఎంపీటీసీ మడకం సత్యనారాయణ దొర, సర్పంచ్ చెదల విశ్వనాథం తదితరులు ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటింటికీ స్టిక్కర్లను అంటించారు. సచివాలయ గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

జి.మాడుగుల: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పేదలకు రక్ష అని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సొలభం సచివాలయం పరిధి మధురమామిడిలో శుక్రవారం ఆమె లబ్ధిదారులను వ్యక్తిగతంగా కలసి పీపుల్స్ సర్వే నిర్వహించారు. గృహ యజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు. పాలమామిడి సచివాలయం పరిధిలో పెద్దపాడులో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు సురభంగి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు, ఎంపీటీసీ చిన్నారావు, సచివాలయ కన్వీనర్ రమణమూర్తి, నాయకులు లకే నరసింహమూర్తి, వతసయ్య, వరహాలనాయుడు, అంద్రయ్య, చిట్టిబాబు, మంగుడు పాల్గొన్నారు.

వై.రామవరం: కోట గ్రామ సచివాలయం పరిధి పుట్టపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు గత టీడీపీ పాలకుల చేసిన మోసాలను వివరించారు. 70 ఇళ్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించారు. ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, మండల, సచివాలయ కన్వీనర్లు కరణం కనకరాజు, మద్దికొండ భారతిబాబు, మడిబాబి పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: చొంపి పంచాయతీ కొత్తవలస గ్రామంలో శుక్రవారం జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ జీనబంధు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు, సచివాలయ కన్వీనర్ తాత్తబాబు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: వంచుల పంచాయతీ నడింవీధిలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ బోయినకుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ ఎంపీటీసీ సరస్వతి, ఏఎంసీ డైరెక్టర్ ఎర్మియా, నేతలు ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

ఎటపాక: జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం గ్రామగ్రామాన ఉత్సాహంగా కొనసాగుతోంది. శుక్రవారం పురుషోత్తపట్టణం సచివాలయం పరిధిలో ప్రతీ ఇంటికి స్టిక్కర్లు అంటించి సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు జయచంద్రారెడ్డి, రమేష్, సుబ్బమ్మ, నరేష్ పాల్గొన్నారు.



గూడెంకొత్తవీధి: నడింవీధిలో బ్రోచర్లను చూపిస్తున్న ఎంపీపీ బోయినకుమారి, తదితరులు



ఎటపాక: పురుషోత్తపట్టణంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంపీటీసీ

24న మండల కార్యవర్గ సమావేశం

గూడెంకొత్తవీధి: స్థానిక కల్యాణ మండపం వద్ద ఈ నెల 24న వైఎస్సార్‌సీపీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ శుక్రవారం తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు హాజరుకావాలని కోరారు.

మాతాశిశుమరణాల నివారణకు చర్యలు



చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యాధికారి వినయ్‌కుమార్

గూడెంకొత్తవీధి: మన్యంలో మాతాశిశుమరణాల నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని గూడెంకొత్తవీధి పీహెచ్‌సీ వైద్యాధికారి వినయ్‌కుమార్ తెలిపారు. ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో భాగంగా రింతాడలో చిన్నారులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసవానికి ముందే గర్భిణులు సమీప ఆస్పత్రుల్లో చేరాలని కోరారు. దీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. సర్పంచ్ లక్ష్మి, ఎంపీహెచ్‌ఈవో సింహాచలం, ఎంఎల్‌హెచ్‌పీ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం కుమారి పాల్గొన్నారు.

పశు వైద్యాధికారిపై దాడి గర్హనీయం

దుంబ్రిగుడ: స్థానిక పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి గౌతమ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అరకులోయ, దుంబ్రిగుడ, అనంతగిరి మండలాలకు చెందిన పశు వైద్య సిబ్బంది శుక్రవారం ఏడీ అశ్వథ్థామను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా మాకవరపాలెం మండలంలోని ఉపాధి హామీ పథకం నోడల్ అధికారిగా విధుల్లో నిర్వహిస్తున్న వైద్యాధికారి గౌతమ్‌పై దాడికి పాల్పడిన రమణను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది సుబ్బారావు, త్రినాథ్‌రావు, అప్పలరాజు, రంజిత్, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



ఏడీకి విన్నవిస్తున్న పశుసంవర్ధక సిబ్బంది

పర్సన్ ఇన్‌చార్జిగా మొద్దు బాధ్యతల స్వీకరణ



మొద్దుకు నియామక పత్రం అందిస్తున్న నాయకులు



నియామకపత్రం చూపుతున్న సూరిబాబు, ఏఎంసీ చైర్మన్, ఇతర నేతలు

దుంబ్రిగుడ: గుంటసీమ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన పర్సన్ ఇన్‌చార్జిగా గొల్లో మొద్దు, డైరెక్టర్లుగా ఆనందరావు, గాసి నియమితులయ్యారు. వీరిలో మొద్దు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి ఎంతో కష్టపడి పని చేసినందుకు తనను గుర్తించి పదవి ఇచ్చిన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు శెట్టి గోపాల్, సీనియర్ నాయకులు శ్రీరాములు, బాక సింహాచలం, కృష్ణారావు, వైస్ ఎంపీపీ ఆనందరావు, సర్పంచ్ వెంకటరావు, ఉప సర్పంచ్ జగ్గునాయుడు, ఎండీయూ జిల్లా అధ్యక్షుడు సునీల్, వినోద్, మల్లేష్, నర్సింగరావు పాల్గొన్నారు.

కొయ్యూరు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా సూరిబాబు

కొయ్యూరు: స్థానిక పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా సుమర్ల సూరిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు ఎంపీ మాధవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జె. రాజులమ్మ, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, నేతలు సురబోయిన సత్యారావు, నర్సీ కృష్ణ పాల్గొన్నారు.

బహిరంగ సభ విజయవంతం చేయాలి

అరకులోయ రూరల్: అరకులోయలో ఈ నెల 25న నిర్వహించే సీపీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ వామపక్షాల నాయకులు శుక్రవారం జీపు జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. కార్మిక చట్టాలు, హక్కులను నిర్వీర్యం చేసి ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తుందన్నారు. కార్యక్రమంలో రామారావు, చిన్నబాబు, మగ్గన్న, భగత్‌రాం, బాలదేవ్, సురేష్, పోతురాజు పాల్గొన్నారు.



అరకులోయలో ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

పోతురాజు గుడిని ధ్వంసం చేసిన ఉన్మాది

చోడవరం రూరల్: జన్నవరం కొత్తూరు గ్రామ రెవెన్యూ అధికారి సియ్యాద్రి సన్యాశినాయుడు తమ గ్రామ శివారులో ఉన్న పోతురాజుబాబుగుడిని ఎవరో ధ్వంసం చేసారని చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కేసు నమోదు చేసుకుని సీఐ గ్రామానికి వెళ్లి విచారించారు. బుచ్చియ్యపేట మండలం కందిపూడి గ్రామానికి చెందిన కొప్పాక గణపతిరావు అనే వ్యక్తి గుడి పైన ఉన్న శిఖర నిర్మాణాన్ని, గుడిలో దీపాలు వెలిగించుకోడానికి నిర్మించిన దీపపు దిమ్మలను ధ్వంసం చేసినట్టు తేలిందన్నారు. అయితే నిందితుడు గణపతిరావు మతిస్థిమితం కోల్పోయాడని, ఉన్మాదంలో ఈ దారుణానికి పాల్పడ్డాడని, ఎటువంటి దురుద్దేశ్యం లేదని జన్నవరం సర్పంచ్, ఉప సర్పంచ్, ఇతర మధ్యవర్తులు స్పష్టం చేశారని కేసు దర్యాప్తు చేస్తున్న సీఐ తెలిపారు.



గుడిలో దీపపు దిమ్మను తవ్వేసిన దృశ్యం

త్రుటిలో తప్పిన ప్రమాదం

మాకవరపాలెం: మండలంలోని తామరం వేంటేశ్వరస్వామి ఆలయానికి సమీపంలో నర్సీపట్నం–విశాఖ ప్రధాన రహదారిని ఆనుకున్న తాటిచెట్టు శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా కూలిపోయింది. రోడ్డుకు అవతల రేకుల షెడ్డుపై చెట్టు పడటంతో ధ్వంసమయింది. ఈ నేపథ్యంలో సిమెంట్ తూరలు నిర్మించి జీవనం సాగిస్తున్న పంచదార్ల గోవిందకు నష్టం వాటిల్లింది. చెట్టు కూలిపోవడంతో సుమారు అర గంటపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

30లోగా రైతు భరోసా కోసం రిజిస్ట్రేషన్

ముంచంగిపుట్టు: రైతు భరోసా సాయం కోసం ఈ నెల 30వ తేదీ లోపు అర్హులైన గిరిజన రైతులు రిజిస్ట్రేషన్స్ చేసుకోవాలని వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి శుక్రవారం తెలిపారు. 2023–24 సంవత్సరానికి ఆర్‌బీకేను సంప్రదించి, ఆధార్ కార్డు, వన్‌బీ పట్టాలు జిరాక్స్‌తో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గతంలో రైతు భరోసా పొందుతూ మరణించే వారి సంబంధికులు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చెట్టి ఉదయ్‌కు పరామర్శ

ముంచంగిపుట్టు: సుజనపేటలో వైఎస్సార్‌సీపీ మండల నేత చెట్టి ఉదయ్ తండ్రి చెట్టి కృష్ణారావు(63) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులను పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, మండల నేతలు జగబంధు, మూర్తి, జయదేవ్, సూరయ్య, కొండలరావు పరామర్శించారు. కృష్ణారావు మృతదేహానికి నివాళులర్పించారు.

ఎంపీటీసీ సభ్యుడికి భరోసా

దుంబ్రిగుడ: మండలంలోని తూటంగి, లైగండ సెగ్మెంట్ ఎంపీటీసీ బురిడి రామారావును వైఎస్సార్‌సీపీ మండల కమిటీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. లైగండ గ్రామంలో ఆయన్ను కలిసి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలున్నా పార్టీ ఆదుకుంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, పార్టీ అధ్యక్షుడు శెట్టి గోపాల్, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, కృష్ణారావు, సింహాచలం, ఎండీయూ జిల్లా అధ్యక్షుడు సునీల్, నర్సింగరావు, మల్లేష్ పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత



మృతుడు తల్లికి నగదు అందిస్తున్న ఎంపీటీసీ

ఎటపాక: రాయనపేట గ్రామ పంచాయతీ కొత్తూరు నారాయణపురం గ్రామంలో బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.10 వేలు ఎంపీటీసీ సోయం వెంకటరమణ శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన ఇర్ప రవి అనారోగ్యంతో మృతి చెందాడు. అతడు వైఎస్సార్ బీమా పథకం లబ్ధిదారు కావడంతో మిగిలిన రూ.90 వేలు నామినీ బ్యాంకు ఖాతాలో జమకానున్నట్టు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

సోలార్ వీధిలైట్ల ఏర్పాటుపై హర్షం



సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేసిన అధికారులు

అనంతగిరి: స్థాక వైఎస్సార్ సంతబయలు వద్ద సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వీధిలైట్లు లేకపోవడంతో చీకటిమయంగా ఉండేదని, అధికారులు చొరవ తీసుకుని, మూడురోడ్లు అనుకుని వీధిలైట్లు ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

క్రీడాకారులకు అభినందన

అనకాపల్లి టౌన్ : ఏయూ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 22, 23 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పవర్‌లిఫ్టింగ్ పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ కార్యదర్శి బద్రీనాథ్ శుక్రవారం అభినందించారు. స్థానిక ఎన్టీఆర్ క్రీడామైదానంలో జెర్సీని ఆవిష్కరించారు.

ప్రమాదభరితంగా ఇసుక మేటలు



కాఫీ ప్లాంటేషన్ సమీపంలోని ఇసుకమేటలు

అనంతగిరి: మండలంలోని అనంతగిరి–భీసుపురం మధ్యలోని కాఫీ ప్లాంటేషన్ సమీపాన ప్రధాన రహదారిపై ఇసుక మేటలు ప్రమాదభరితంగా మారాయి. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మలుపు కావడంతో వీటి వద్దకు వచ్చేసరికి వాహనాలు అదుపుతప్పి జారి పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వీటిని తొలగించాలని వారు కోరుతున్నారు.

ధ్రువీకరించాకే మాంసం విక్రయం

- జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్

అరకులోయ రూరల్: పశుసంవర్ధక వైద్యాధికారులు ధ్రువీకరించిన తర్వాతేనే మాంసం విక్రయించాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం రెండో రోజు గిరిజన సహకార సంస్థ గొడౌన్‌లో సరుకుల నాణ్యతలను పరిశీలించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ సిబ్బందితోపాటు మాంసం దుకాణా నిర్వాహకులతో సమావేశమయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా గొర్రెలు, మేక మాంసాన్ని వ్యాపారులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పశుసంవర్ధక శాఖ ఏడీ అశ్వథ్థామ, ఏఎంసీ చైర్మన్ రాజారమేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్, డైరెక్టర్ గురు, కో–ఆప్షన్ సభ్యుడు రహీంతుల్లా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ బాలకృష్ణ తదితరులు

రంపచోడవరం: వైఎస్సార్ సీపీలో ఆధ్వర్యంలో శుక్రవారం రంపచోడవరంలో ముస్లింలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, తుర్రం వెంకటేశ్వర్లుదొర, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ కారుకోడి పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇఫ్తార్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కాపారపు రూతూ, నాయకులు నందూరి రాంబాబు, బొబ్బా శేఖర్, పువ్వాడ బాలనారాయణ, కుంచే లక్ష్మి , అబ్రహం పాల్గొన్నారు.

నువ్వుల సాగుపై రైతులకు అవగాహన

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం, అందలాపల్లిలో బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం నమూనా ప్రదర్శనలో భాగంగా నువ్వుల పంటను శుక్రవారం పరిశీలించారు. బీసీటీ కేవీకే ద్వారా సరఫరా చేసిన వైఎల్ఎం–66 నువ్వుల రకం పంట సాగు తీరుని అధ్యయనం చేశారు. నువ్వులలో సమగ్ర పంటల యాజమాన్యంపై బీసీటీ శాస్త్రవేత్త శ్రీనివాసరావు రైతులకు వివరించారు. ఏవో శంకర్‌గోవింద, మహిళా అభ్యుదయ రైతులు కొణతాల రామ సత్యవతి, బుద్ధ కృష్ణారావు, బీసీటీ సామాజిక కార్యకర్త పీఏ నాయుడు, రైతులు బి.దేవి, ఎస్.పరశురాం పాల్గొన్నారు.



అందలాపల్లిలో నువ్వు పంటపై క్షేత్ర సందర్శనలో బీసీటీ కేవీకే శాస్త్రవేత్తలు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



కన్నంపాలెంలో మహిళతో మాట్లాడుతున్న విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: అర్హతే కొలమానంగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణంలో సచివాలయం–5 పరిధిలో అన్నవరం, పెదబజార్, లక్ష్మీదేవిపేట వీధుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల మంజూరుపై ఆరా తీశారు. సచివాలయం, వలంటీర్ల పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సీసీరోడ్లు, కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ధర్మశ్రీ చెప్పారు. అనంతరం సచివాలయ సిబ్బందితో ధర్మశ్రీ సమీక్ష నిర్వహించారు. పూర్తిస్థాయిలో సచివాలయ సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, తహసీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో చైతన్య, పంచాయతీ డీఈఈ ప్రసాద్, హౌసింగ్ ఏఈ రమణమూర్తి, వైస్ ఎంపీపీ బుద్ద గంగరాజు, సర్పంచ్ బండి నూకాలమ్మ, ఉపసర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, ఎంపీటీసీ గూనూరు కరుణకుమారి, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, వార్డు మెంబరు గూనూరు రాజు పాల్గొన్నారు.